

క్రైస్తవ మాసపత్రిక
www.preachers
కృపావాక్కు
జూన్
2026
SONY

Editor:
Dr. K.G. Kumar, Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము - కె.జి. కుమార్

2. క్రీస్తులో సామాన్యమైన జీవితము - పి. చంద్రశేఖర్

3. బర్నబా అనే సువార్తికుడు - డి. శ్రీధరరావు

OWNERSHIP INFORMATION:

Publisher	:	Dr. K.G. Kumar
Printer	:	Mr. G. Venkateswarao
Owner	:	Dr. K.G. Kumar
Printing Press	:	Near Pindala Tank Jawahar Street Kakinada-533003
Place of Publication	:	Turangi, Kakinada-533 016 D.No.7-113, Ravindranagar, Turangi, Kakinada-533 016, E.G.Dist., A.P.,
Periodicity of Publication & Language	:	Monthly, Telugu & English
Nationality	:	Indian

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్‌కైనను పంపవచ్చును

ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ

RTGS Code: SIBL0000126, అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

క్రీస్తువారిక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 29 | జూన్ 2026 | సంచిక 6

మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము. కీ. 90:12

"మా దినములను లెక్కించుటకు మాకు నేర్పుము, అప్పుడు మేము జ్ఞానహృదయమును సంపాదించుకొందుము" (కీర్తనలు 90:12).

అనేది మోషేగారు చేసే ప్రార్థన. ఇది మానవ జీవితంయొక్క సంక్షిప్తతను స్వీకరించి, మన సమయాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వహించుకోవాలని మనల్ని ప్రోత్సహిస్తుంది.

మన ప్రాధాన్యతలను నిత్యత్వంతో సమలేఖనం చేయడం ద్వారా, మనం కేవలం తీరికలేని జీవితం నుండి ఆధ్యాత్మిక ప్రయోజనం ఉన్న జీవితానికి మారుతాము.

పరిచయం: మన ధనము మన అనుచరులను, లేదా మన విజయాలను లెక్కించుకోమని ప్రోత్సహించే విధానములో మనం జీవిస్తున్నాము.

మనం రోజంతా ఉన్నత స్థానాలకు ఎదుగుతూ, సంపదను పోగుచేసుకుంటూ, ఒక పని నుండి మరొక పనికి పరుగెడుతూ గడుపుతాము.

కానీ మోషేకు ఆపాదించబడిన ప్రార్థన అయిన 90వ కీర్తనలో, మనకు పూర్తిగా భిన్నమైన విధానము ఇవ్వబడింది. మన దినాలను లెక్కించుకోమని మనకు పిలుపునివ్వబడింది. మోషే కాలం గడిచిపోతుందనే వాస్తవాన్ని అర్థం చేసుకున్నాడు.

10వ వచనంలో, మన సంవత్సరాలు "క్షీణించిపోతాయి, మనం ఎగిరిపోతాము" అని ఆయన రాశాడు (కీర్తన 90:10).

ఆయన మనల్ని నిరుత్సాహపరచడానికి లేదా మరణంపట్ల భయపడేలా చేయడానికి ప్రయత్నించడం లేదు; దానికి బదులుగా, ఆయన మనకు సార్థకమైన జీవితానికి కీలకాన్ని అందిస్తున్నాడు.

మన దినాలను లెక్కించడం అంటే ఆందోళనతో గడియారాన్ని లెక్కించడం కాదు అది ఆయన రాజ్యంకోసం ప్రతి ఒక్క రోజును సద్వినియోగం చేసుకోవడానికి మనకు సహాయం చేయమని దేవుడిని అడగడమే (మత్త. 6:25,33; 7:7) .

మన దినాలను లెక్కించడం అంటే ఏమిటి?

"మన దినాలను లెక్కించడం" అంటే భూమిపై మన సమయం పరిమితమైనదని గుర్తించడం. ఇందులో "ఆధ్యాత్మిక అంకగణితం" (గణితము లేక లెక్కలు) ఇమిడి ఉంటుంది.

జీవితం అల్పమైనదని గుర్తించండి

ఇక్కడ మన సమయం తాత్కాలికమైనది, యాకోబు 4:14లో వర్ణించినట్లుగా అది ఒక "ఆవిరి" వంటిది. నిత్యమైనవాటికి ప్రాధాన్యత ఇవ్వండి (కొల. 3:1-4).

1 కొరింథీయులు 3:12-15 మనకు గుర్తు చేస్తున్నట్లుగా, మనం మన కార్యకలాపాలను మూల్యాంకనం (అంచనా) చేసి, శాశ్వతమైన విలువ కలిగిన వాటిపై దృష్టి పెట్టాలి.

ఈ రోజును సద్వినియోగం చేసుకోండి

ఎఫెసీయులకు 5:15-16లో బోధించినట్లుగా, రోజులు తక్కువగా ఉన్నాయి కాబట్టి మన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, "ప్రతి అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలి"

ఫలితం: జ్ఞాన హృదయాన్ని పొందడం మనం మన దినచర్యను దేవుని చిత్తానికి అనుగుణంగా మార్చుకున్నప్పుడు, దాని ప్రత్యక్ష ఫలితంగా మనం "జ్ఞాన హృదయాన్ని" పొందుతాము.

వాక్యమునందు వివరించబడిన నిజమైన జ్ఞానం కేవలం తెలివితేటలు లేదా మేధస్సుకంటే ఎక్కువ.

జ్ఞానం మన దృక్పథాన్ని మారుస్తుంది: మన ప్రస్తుత పోరాటాలు మరియు తాత్కాలిక ప్రయత్నాలు శాశ్వత వాస్తవాలతో పోలిస్తే చాలా తక్కువని గ్రహించడానికి అది మనకు సహాయపడుతుంది.

2 కొరింథీయులు 4:18లో చెప్పినట్లుగా, మనం కనిపించే వాటిమీద కాకుండా కనిపించని వాటిమీద మన దృష్టిని నిలుపుతాము.

జ్ఞానం మన చర్యలను మారుస్తుంది: మనం మన కుటుంబాలను ఎలా ప్రేమించాలో, మన సమాజానికి ఎలా సేవ చేయాలో, మరియు దేవుడు మన చేతుల్లో ఉంచిన వనరులను మనము ఎలా ఉపయోగించుకోవాలో అది నిర్దేశిస్తుంది.

జ్ఞానం శాశ్వతమైన వారసత్వానికి దారితీస్తుంది: మనం మన సమయాన్ని దేవునికి అప్పగించినప్పుడు,

కీర్తన 90:17లో మోషేవలె మనం కూడా ప్రార్థించవచ్చు: "మా దేవుడైన యెహోవా కటాక్షము మామీద నిలుచును గాక; మా చేతిపనిని మాకు స్థిరపరచుము అవును, మా చేతిపనిని స్థిరపరచుము."

జ్ఞానంతో నిండిన జీవితాన్ని గడపడం దానిని మన దైనందిన కార్యకలాపాలకు ఎలా అన్వయించుకోవాలో నేర్పును?

మొదటగా, మనం ఈ కృప కోసం దేవుణ్ణి అడగాలి. ఎవరికైనా జ్ఞానం తక్కువగా ఉంటే,అందరికీ ఉదారంగా ఇచ్చే దేవుణ్ణి అడగాలని యాకో.1:5 మనకు చెబుతోంది.

రెండవది, సమయంపై మనకున్న గట్టి పట్టును వదులుకోవడం మనం నేర్చుకోవాలి. మన రోజులు దేవునికి చెందినవని మనం గ్రహించినప్పుడు, కొరత గురించి ఆందోళన చెందడం మానేసి, దానికి బదులుగా మన సమయాన్ని ఆయనకు మరియు మన పొరుగువారికి ప్రేమతో, సేవతో అంకితం చేస్తాము.

ముగింపు మరియు కార్యాచరణకు పిలుపు శాశ్వతం కాని వాటిపై జీవితాన్ని వృధా చేయడానికి సమయం చాలా చిన్నది. జ్ఞాన హృదయాన్ని ప్రసాదించమని ఈ రోజు మనము దేవుణ్ణి అడుగుదాము. జీవితం ఎంత అల్పమైనదో ఆయన మన కళ్ళు తెరిపించి, ఆయనకే అత్యధిక మహిమను తెచ్చే విషయాలలో మన దినాలను వెచ్చించేలా మనకు శక్తిని ప్రసాదించాలని ప్రార్థిద్దాం.

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

క్రీస్తులో సామాన్యమైన జీవితము

ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి వందనములు. మనము ఈ లోకములో దేవుని పిల్లలముగా సామాన్యమైన/సాధారణమైన జీవితమును జీవించవలెను. అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు వ్రాస్తూ ఇట్లనెను. "మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానము ననుసరింపక, దేవుడనుగ్రహించు పరిశుద్ధతతోను, నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటిమనియు, విశేషముగా మీ యెడలను నడుచుకొంటిమనియు మా మనస్సాక్షి సాక్ష్యమిచ్చుటయే" (2 కొరి. 1:12, 11:3).

1) సాదాసీదాగా జీవించడమంటే స్పష్టముగా, సులభంగా అర్థం చేసుకోకలిగేలాగ జీవించుట అని అర్థము
2) సాధారణముగా జీవించుట అనునది సంక్లిష్టమైనది లేక కష్టమైనది కాదు అని అది సహజమైనది.
3) కొంతమంది ప్రజలు సామాన్యముగా లేక సాదాసీదాగా జీవించుట అంటే అజ్ఞానముగా, వెనుకబడి జీవించుట అని భావించెదరు.
4) ఏది ఏమైనప్పటికి క్రైస్తవ జీవితము జీవించుట నిష్కపటమైనది నిష్కళంకమైనది.

I. క్రీస్తు సాధారణమైన జీవితమును జీవించెను

1) ఆయన దీనస్థితిలో జన్మించెను (మత్త. 1:18)
2) ఆయన వడ్లవాని కుమారుడుగా పిలువబడెను - ఇతడు వడ్లవాని కుమారుడు కాడా? ఇతని తల్లి పేరు మరియ కాదా? యాకోబు యోసేపు సీమోను యూదాయనువారు ఇతని సోదరులు కారా? ఇతని సోదరీమణులందరు మనతోనే యున్నారు కారా? (మత్త. 13:55-56)
3) ఆ దినములలో యేసు గలిలయలోని నజరేతు నుండి వచ్చి యొర్దానులో యోహానుచేత బాప్తిస్మము పొందుట ద్వారా క్రీస్తు తనకు తాను తగ్గించుకొని విధేయత కలిగియుండెను (మార్కు 1:9)

4) యేసు పాపులను చేర్చుకొని వారితో కూడ భోజనము చేయుచున్నాడని (లూకా 15:2) పరిసయ్యులు, శాస్త్రులును చాలా సణుగుకొనిరి (లూకా 15:2).

5) యేసు అందరికి సులువుగా అర్థం చేసుకొను పాఠములను బోధించెను లేక సాధారణ పాఠములనే బోధించెను (మత్త. 5,6,7 అధ్యా.)

6) ఆయన చాలా దీనమరణమును పొందెను (మత్త. 27వ అధ్యా.) మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతయు చీకటికమ్మెను. మూడు గంటలకు యేసు ఎలోయీ, ఎలోయీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేక వేసెను .... అంతట యేసు గొప్ప కేక వేసి ప్రాణము విడిచెను (మార్కు 15:33-37).

II. ఆయన సాధారణ సువార్తను తీసుకొని వచ్చెను.

1) "లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" (1 కొరి. 15:3,4). ఆ సువార్త ఆయన మరణ, సమాధి, పునరుత్థానములపై ఆధారపడెను.

2) ఆ సువార్త విని ఆయనయందు విశ్వాసముంచి బాప్తిస్మము పొందువాడు రక్షించబడును (మార్కు 16:15-16).

III. ఆయన సాధారణమైన సంఘమును స్థాపించెను

1) క్రీస్తు తన సంఘమును నిర్మించెను "మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను" (మత్త. 16:18).

నేడు కొంతమంది కోట్ల రూపాయలు వెచ్చించి చర్చ్ బిల్డింగ్స్ కట్టుచున్నారు. ప్రభువు నిర్మించిన సంఘము అట్టిది కాదు. ఆయన స్వరక్తంచే నిర్మించబడిన సంఘము. ఆయన రక్తమునకు విలువ కట్టలేము ..... "వెండి బంగారములవంటి క్షయవస్తువులచేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును

నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత విమోచింపబడితిరని మీరెరుగుదురు'' (1 పేతు. 1:18-20).

2) రక్షణ పొందుచున్నవారు అనుదినము సంఘములో చేర్చబడుచున్నారు (అపొ.కా. 2:47).

3) పిలువబడిన సమూహము ఆ సంఘము కలిగియుండును (కొల. 1:13-14).

4) క్రీస్తు ఆ సంఘమునకు శిరస్సు, రక్షకుడు, ఆ సంఘము కొరకు ప్రభువు మరల తిరిగి వచ్చును (ఎఫె. 5:23).

IV. ఆయన సాధారణమైన ఆరాధన ప్రారంభించెను

1) ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధింతురు (యోహాను 4:24)

ఆరాధన అంశములు

ఎ. పాటలు పాడుట - ఎఫె. 5:19, కొల. 3:16, 1 కొరి. 14:15

బి. ప్రార్థన చేయుట-లూకా 18:1, 1 థెస్స. 5:17, ఎఫె. 6:18, యూదా 21

సి. వాక్యఉపదేశము - 1 కొరి. 9:16, అపొ.కా. 2:42

డి. ప్రభురాత్రి భోజనము - 1 కొరి. 11:23-33

ఇ. కానుకలు ఇచ్చుట - 1 కొరి. 16:1-2, 2 కొరి. 9:7

V. ఆయన సాధారణమైన గ్రంథమును మనకు ఇచ్చెను

1) అది స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణమైన నియమము (యాకోబు 1:25)

2) దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమో. 3:16-17).

3) దేవుని వాక్యము నిర్మలమైన పాలవంటిది (1 పేతు. 2:3) రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను ఆపేక్షించుడి.

4) ఇందులో వ్రాయబడిన విషయములను మనము తప్పక విశ్వసించవలెను (యోహాను 20:30,31).

యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను.

VI. ఆయన సాధారణ జీవితం జీవించెను

1) బహునమ్రత కలిగి ఆయన జీవించెను (ఫిలి. 2:5-8)

2) ఓర్పు కలిగి జీవించెను (యాకోబు 5:10)

3) మనము దేవుని ప్రేమించి ఒకరిపట్లకొకరు ప్రేమ కలిగియుండవలెను (ఫిలి. 2:2)

4) వేషధారులమై యుండకూడదు (మార్కు 7:7)

5) ఈ లోకములో స్వస్థబుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకుచుండవలెనని మనకు బోధించుచున్నది (తీతు 2:12-13)

6) మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి, శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము బ్రతుకుచుండవలెను (తీతు 2:12-13).

ప్రియమైన పాఠకులారా ఇది నిజమైన క్రైస్తవ్యము ఇది చాలా సులువైనది కాని కొన్ని సమయములలో ఈ మార్గము కొంచెం కష్టంగా అనిపించును రాను రాను అది అలవాటు అవుతుంది. సర్వసాధారణముగా ప్రజలు ఏవి ప్రత్యేకమైనవో ఏవి మర్మముగా ఉంటాయో అట్టివాటిని అనుసరిస్తారు. ప్రియమైన మిత్రులారా మీరు దేవుని వాక్యం విని, విశ్వసించి మారుమనస్సు పొంది తదుపరి బాప్తిస్మము పొంది క్రీస్తువలె సాధారణ జీవితము జీవింతుము. మీకు శుభములు కలుగును గాక! మీకందరికి నా వందనములు.

డి. శ్రీధర్‌రావు, M.A.,
PT School 9154927278

"బర్నబా అనే సువార్తికుడు"

మూలవాక్యము: అపొ.కా. 11:19-26

ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. నేటి మన సంచికలో బర్నబా అనే ఆది సంఘ సభ్యుడు. సువార్తికుడును గూర్చి మనము కొన్ని విషయములను తెలుసుకుందుము.

ప్రియమైనవారలార "ఈ బర్నబాను" గూర్చి అపొ.కా. 4:36-37లో మనము చూచినప్పుడు ఇతడు?

1. కుప్రలో పుట్టిన లేవీయుడు
2. ఇతనికి అపొస్తలులు "హెచ్చరిక పుత్రుడు" అని అర్థమిచ్చు బర్నబా అను పేరు పెట్టియుండిరి అనగా ఆదరణ పుత్రుడు.
3. ఇతడు భూమిగలవాడు అయినను దానిని అమ్మి దాని వెలతెచ్చి అపొస్తలుల పాదములయొద్ద పెట్టెను. ఎందుకు అలా చేసెను అనగా ఆ దినములలో సువార్త వ్యాప్తి జరగాలని క్రీస్తుప్రభువుయొక్క పునరుత్థానమును గూర్చి బలముగా ప్రకటించుచుండిరి. ఎవరును తనకు కలిగినవాటిలో ఏదియు తనదని అనుకోలేదు (32-33). అందువలన దేవుని పనికొరకు వారు ఎంతో దాతృత్వముగా ఇచ్చియుండిరి. అపొస్తలులు ప్రతివానికి వానివాని అక్కరకొలది పంచిపెట్టిరి. గనుక వారిలో ఎవరికిని కొదువలేకపోయెను (35వ). అందువలన బర్నబా కూడా దేవుని పనికొరకు భూమి అమ్మి వాటి వెలతెచ్చి అపొస్తలుల పాదములయొద్ద పెట్టెను. ఇతడు చేసిన అనేకమైన మంచి పనులు మనము గమనించినప్పుడు నేడు సంఘములలో మనము కూడా బర్నబాలాంటివారము కావలసిన అవసరమున్నది. దేవుని సువార్తను ప్రకటించుటలో దేవునికి ఇచ్చుటలో అతడు చేసినవాటిని చూచినప్పుడు అలాంటి మంచి క్రైస్తవులు నేడు దినములలో ఎంతో అవసరము.

4. పౌలును యెరూషలేము సంఘమునకు పరిచయము చేసెను. అపొ. 9:27. యెరూషలేములోని శిష్యులు పౌలును నమ్మకపోవుటచే బర్నబా అతనిని దగ్గరకు తీసుకొని అతనిని గూర్చి వివరముగా వారికి తెలియజెప్పెను అంతట వారు పౌలును అనుసరించిరి.

5. బహుశ్రమలు కలుగుచున్న కాలంలో ఇతడు యెరూషలేము సంఘపువారిచేత అంతియొకయకు సువార్త నిమిత్తము పంపబడెను. అపొ.కా. 11:22.

6. అంతియొకయలో దేవుని కృపను చూచి సంతోషించి ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను. అపొ.కా. 11:23. సువార్తను ప్రకించుటే కాక విశ్వాసులను హెచ్చరించే స్థితిలోనికి బర్నబా వెళ్లినట్లు మనము చూడగలము.

7. అతడు పరిశుద్ధాత్మతో నిండినవాడు: బర్నబా పరిశుద్ధాత్మతో నిండినవాడు అయితే నేడు పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడిన వాక్యముతో నేడు ప్రతీ క్రైస్తవుడు నిండినవాడై యుండుట అవసరమై యున్నది. కొల. 3:16. క్రీస్తు వాక్యము మనయందు సమృద్ధిగా నివసింపనీయుడి.

8. బర్నబా విశ్వాసముతో నింపబడినవాడు: విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. దేవునియొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా. హెబ్రీ 11:6. దేవుని పనిని సంపూర్తిగా చేయాలన్న దేవుని కొరకు జీవించాలన్న దేవుని ద్వారా ఆశీర్వదింపబడాలన్న విశ్వాసము అనేది చాలా అవసరము. విశ్వాసము ఉన్నప్పుడే మనము దేవునికి నమ్మకమైనవారిగా జీవించగలము. కొల. 2:6-7.

9. సత్పురుషుడు : మంచి పురుషుడు దేవుని పని చేయుటకు మంచి ప్రవర్తన అవసరము. బర్నబా మంచి పురుషుడు. అపొ.కా. 6:3,5.

10. సౌలును వెదకుటకు తార్సునకు వెళ్లి అతనిని కనుగొని అంతియొకయకు తోడుకొని వచ్చెను. వారిద్దరు కలసి యొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనములకు వాక్యమును బోధించిరి. అపొ.కా. 11:26. అంటే

పౌలుతో కలసి సువార్త పనిచేసినవాడు పౌలును అంతియొకయ సంఘమునకు నడిపించినవాడు.

11. దేవుని పనికొరకు పరిశుద్ధాత్మచేత ఎన్నుకొనబడ్డాడు. అపొ.కా. 13:2. ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ బర్నబాను, పౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను. బర్నబాయొక్క మంచి విశ్వాసము దేవునియందు అతనికున్న భక్తి ఎంతో అభినందించదగినది పరిశుద్ధాత్మ అందుకొరకై ఎన్నుకొన్నది.

12. సువార్త పని నిమిత్తము బర్నబా హింసింపబడినవాడు. అపొ.కా. 13:50 పౌలునకు బర్నబాకు హింస కలుగజేసి వారిని తమ ప్రాంతముల నుండి వెళ్లగొట్టిరి.

కావున ప్రియమైనవారలారా బర్నబాను గూర్చి మనము బైబిలునందు చాలా తక్కువ విషయములను చూడగలము. అయితే అవి మిక్కిలి విలువైన విషయములు ఎంతో గొప్ప విషయములు.

నేడు సేవ చేస్తున్న సువార్తికులు సంఘములో ఉన్న యౌవనస్థులు, పెద్దలు, పిన్నలు, స్త్రీలు అందరు కూడా బర్నబాలాంటివారు కావలసిన అవసరత ఎంతైనా ఉన్నది. మనము క్రీస్తువలే కావాలని ప్రభువు కోరియున్నాడు. కాని అది సాధ్యము కాదు బాప్తిస్మము ఇచ్చు యోహానువలెను లేదా అపొస్తలుడైన పౌలువలెను అవ్వగలదుమా లేదు. కనీసము బర్నబావలే జీవించుటకు ప్రయత్నించదు. ప్రతి సంఘములో ప్రతి గ్రామములో బర్నబాలాంటివారు దేవునికి ఎంతో అవసరము. అతని పేరు పరిశుద్ధ గ్రంధమందు వ్రాయబడినది. మనము కూడా బర్నబావలే జీవించిట్లయితే దేవుని యెదుట మంచి బహుమానము పొందుదుము. అట్టి కృపాభాగ్యము దేవుడు దయచేయును గాక. అందరికి వందనములు.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

ఉచిత బైబిల్ ట్రైనింగ్

పి.టి. స్కూలునందు

పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ **(D.Th.)** లేదా 2 సం॥ **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ **(D.Th.)** లేదా 3 సం॥ **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
(గ్రీకు, ఇంగ్లీషు వేర్పుట మా ప్రత్యేకము)

చేతివృత్తులు : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను

నెలసరి స్టైఫండ్ రూ.1000

అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయబడును

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
సెల్: 9849031095, 9441754711
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.in

సీట్లు పరిమితము

నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్

పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరగుచున్నవి

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు,

అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

కోర్స్ కాలపరిమితి : 2 సం॥లు

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

నెలసరి స్టైఫండ్ రూ. 1000

ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొని రావలెను

అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయబడును

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

కోర్సు వ్యవధి : 2 సం॥లు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

గమనిక ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి తీసుకొన్నట్లయితే 1వ సెమిస్టర్ బుక్స్ రూ.750 అగును లేక ఈ దిగువ నెంబర్‌కి రూ.850 పే చేసిన యెడల మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు. దీనికి ఎటువంటి స్టైఫండ్ ఇవ్వబడదు.

Phone Pay or Google Pay

9441754711 Devisetti Sathish Naidu

మరియు మీ అడ్రస్ వాట్సప్‌లో పంపించగలరు

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము. గురువారం మధ్యాహ్నంతో పరీక్షలు అగును. మధ్యాహ్నం భోజనము చేసి వెళ్ళిపోవచ్చును.